తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

11 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 283

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ప్రభుత్వ స్కూళ్లు కాలేజీలకు ఫ్రీ కరెంట్

## ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

తరంగాలు–హైదరాబాద్

సమస్యల పరిష్కారానికి చర్చలే మార్గమనీ, నిర్బంధాలతో ఏదో సాధిస్తామనుకుంటే పొరపాటేనని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయా శాఖల్లో సంబంధిత అంశాలపై ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టంచేశారు. గత పదేండ్లుగా కేసీఆర్ కుటుంబమే సంఘాలకు గౌరవాధ్యక్షులుగా ఉన్నారనీ, సమస్యలు చెప్పుకునే అవకాశంలేక ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రం (ఎమ్‌సీహెచ్ఆర్డీ)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. వారి సమస్యల పరిష్కారాన్ని కోరుతూ తమపార్టీ మ్యానిఫెస్టోలో పెట్టామనీ, అధికారంలోకి వచ్చాక దానికోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామనీ, కిందిస్థాయి సిబ్బందిని కూడా నియమిస్తామని చెప్పారు. ఉద్యోగుల డిఏ అంశాన్ని మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వివిధ శాఖల్లో దాదాపు 1,100 మంది రిటైర్డ్ ఉద్యోగులు పనిచేస్తున్నారనీ, వారి కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉద్యోగుల్లో 95శాతం మంది నిజాయితీగా పని చేస్తున్నారని అన్నారు. ఉద్యోగ సంఘాలపై కక్షకట్టి వాటిని రద్దు చేస్తే%ౌా%ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్నే రద్దు చేశారని తెలిపారు. తెలంగాణ సమాజమంతా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుందనీ, దీనిలో విద్యార్థి, ఉద్యోగ, కార్మిక, యువజన సంఘాల పాత్ర కీలకమైందని చెప్పారు. ఏ ఒక్క రాజకీయ పార్టీతోనో రాష్ట్రం సిద్ధించిందనుకోవడం అసంబద్ధ వాదన అని తేల్చిచెప్పారు. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని మాజీ సీఎం కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారనీ, కానిస్టేబుల్ కిష్టయ్య రక్తం చిందించారనీ, శ్రీకాంతాచారి మాంసపుముద్దలా మారారంటూ వారి త్యాగాలను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. తనకు తానే తెలంగాణ బాపుగా

-మిగతా 2 లో

# రాష్ట్రానికి ద్రోహం చేసినవారు పొత్తులతో వస్తున్నారు!

- నోటాకు వచ్చిన ఓట్లు కూడా రానివారు పొత్తులు పెట్టుకుంటున్నారు
- మేదరమెట్ల 'సిద్ధం' సభలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి



తరంగాలు– బాపట్ల జిల్లా

రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు, ప్రజల చేతిలో చిత్తుగా ఓడిన వారు పొత్తులతో ఎన్నికల బరిలో దిగుతున్నారని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. నోటాకు వచ్చిన ఓట్లు కూడా రానివారు పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పొత్తుల పార్టీల్లో సైన్యాధిపతులే ఉన్నారని, సైన్యం లేదని విమర్శించారు. బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ఆదివారం జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడుతూ బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలో దిగడం పట్ల తనదైన శైలిలో ఆ పార్టీలను విమర్శించారు. అయితే, ఎక్కడా నేరుగా బిజెపి పేరుగానీ, ప్రధాని మోడీ పేరుగానీ ప్రస్తావించలేదు. చంద్రబాబుకు ఉన్నట్లుగా తనకు పొలిటికల్ స్టార్స్ లేరన్నారు. నక్షత్రాలు ఎన్ని ఉన్నాయో అంతటి ప్రజా స్టార్స్ తన వైపు ఉన్నారని, వారంతా తన స్టార్ క్యాంపెయినర్లని పేర్కొన్నారు. త్వరలోఎన్నికల నోటిఫికేషన్

-మిగతా 2 లో

# పాపం పసివాళ్లు

- అనుమానాస్పదంగా ఇద్దరు పసిపిల్లలు మృతి..
- తల్లిదండ్రులే ఈ దారుణానికి ఒడిగట్టారని స్థానికుల ఆరోపణలు..
- పరారీలో తల్లిదండ్రులు
- నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తుల డిమాండ్



తరంగాలు/ మహబూబాబాద్, :

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం అంకన్న గూడెం లో శనివారం రాత్రి అభం శుభం తెలియని ఇద్దరు పసిపిల్లలు విషం కలిపిన పాలను తాగి మరణించారానే వార్త ఒక్కసారిగా గార్ల మండల ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే స్థానికుల కథనం ప్రకారం గత రెండు రోజుల క్రితం నామాలపాడు గ్రామం నుంచి అనిల్,దేవి అనే దంపతులు కుటుంబ తగాదాల నేపథ్యంలో గొడవ పెట్టుకొని శనివారం సాయంత్రానికి అంకన్న గూడెం చేరారని, ఇక్కడ

-మిగతా 2 లో

# భవిష్యత్తు గురించి ఆలోచిద్దాం గతం వద్దు..



- మూడు తొమ్మిదులు పోయినా రుణమాఫీ కాలే..
- కాంగ్రెస్ మాయమాటలతో ప్రజలు మోసపోయారు
- మార్చి 17తర్వాత ప్రజల్లోకి వెళ్దాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తరంగాలు–కామారెడ్డి

ప్రస్తుతం మనం గతం గురించి మాట్లాడుకోవద్దని.. భవిష్యత్తు గురించి ఆలోచిద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ జనవరి 9, ఫిబ్రవరి 9, మార్చి 9 మూడు తొమ్మిదులు పోయినా ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారని ఏ కార్యకర్త కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గంప గోవర్ధన్ మీకు అండగా ఉన్నారని, ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో తాము ఎంత ఇబ్బంది పడుతున్నారో రైతులకు తెలుసని, పంటలు ఎండిపోయి పెట్టుబడి రాక

-మిగతా 2 లో




## నీట్ 2024 కు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

- 25 లక్షలకు పైగానే అప్లికేషన్లు
- గతేడాదితో పోలిస్తే 4.2 లక్షలు అధికం
- గడువు తేదీ ఈనెల 16 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ : దేశంలోని వైద్య కళాశాలల్లో ప్రవేశానికి ప్రతి యేటా నిర్వహించే నీట్ పరీక్షకు దరఖాస్తులు ఈసారి వెల్లువలా వచ్చిపడుతున్నాయి. 25 లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చి చేరాయి. ఇది గతేడాదితో పోలిస్తే 4.2 లక్షలు అధికం కావటం గమనార్హం. నీట్ యూజీ

-మిగతా 2 లో



## అధికారంలోకి వస్తే కులగణన


-రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : తాము అధికారంలోకి వస్తే కుల గణనను నిర్వహించాలనే తన పార్టీ సంకల్పాన్ని రాహుల్ గాంధీ నొక్కిచెప్పారు. ఈ సరైన అడుగుతో ఆర్థిక మ్యాపింగ్‌తో పాటు రిజర్వేషన్‌పై 50 శాతం పరిమితిని తొలగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ నినాదం ”గణన” అనీ, ఎందుకంటే అది న్యాయం వైపు మొదటి అడుగు అని రాహుల్ చెప్పారు. ”ఎవరు

-మిగతా 2 లో

# ఎన్నికల్లో ప్రభావం చూపని నోటా

## - ఐదేండ్లలో ఓటేసింది 1.29 కోట్ల మందే
## - మరోవైపు చట్టసభల్లో పెరుగుతున్న నేర చరితులు




తరంగాలు–న్యూఢిల్లీ :

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై 'నోటా' బటన్‌కు అవకాశం కల్పించి పది సంవత్సరాలు దాటింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈవీఎంలో నోటాను చేర్చారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరూ నచ్చక పోతే ఓటరు నోటాను ఎంచుకోవచ్చు. అయితే ఈ అవకా శాన్ని ఉపయోగించుకుంటున్న ఓటర్ల సంఖ్య మాత్రం బాగా తక్కువగా ఉంటోంది.ఫలితాలపై దాని ప్రభావం ఏ మాత్రం లేకపోవడంతో పలువురు నిపుణులు నోటాను 'పళ్లు లేని పులి', 'కోరలు తీసిన పాము'గా అభివర్ణిస్తున్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2013లో నోటాను ప్రవేశపెట్టారు. కళంకిత అభ్యర్థులను బరిలో నిలపకుండా రాజకీయ పార్టీలను నిరుత్సాహపరచేందుకే ఈ ఆప్షన్‌ను తీసుకొచ్చారు. రంగంలో ఉన్న ఏ అభ్యర్థికీ ఓటు వేయరాదని ఓటరు నిర్ణయించుకున్నప్పుడు అతనికి ఉన్న ఏకైక అవకాశం నోటా. బ్యాలెట్ పత్రాలు, ఈవీఎంలలో

-మిగతా 2 లో

# సొంతనేతల నుంచే ఈటలకు ఓటమిగండం

- పార్టీకి రాజీనామా చేసిన జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి
- అసహనంలో కూన శ్రీశైలంగౌడ్



తరంగాలు–హైదరాబాద్

'చెప్పులోన రాయి చెవిలోన జోరీగ.. కంటిలోని నలుసు కాలిముల్లు..ఇంటిలోన పోరు ఇంతింతగాదయ విశ్వదాభిరామ వినురవేమ' అంటూ ఇంటిపోరులోని బాధను చాలా చక్కగా వివరించారు వేమన. సరిగ్గా ఈటల రాజేందర్ పరిస్థితి ఇప్పుడు ఇలాగే ఉంది. ఆయనకు బయటిపోరు కంటే ఇంటిపోరే ఎక్కువైంది. మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి ఏకంగా బీజేపీకి ఆదివారం రాజీనామా చేశాడు. ఆయన అసంతృప్తిని పసిగట్టిన రాష్ట్ర నాయకత్వం

-మిగతా 2 లో

# భవిష్యత్తు గురించి ఆలోచిద్దాం గతం వద్దు

(మొదటి తరువాయి)



ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోయారన్నారు. రైతుబంధు మూడెకరాలకు మించి ఇప్పటికీ పడలేదని, కేసీఆర్ కామారెడ్డిలో గెలిస్తే రైతుల పొలాలు గుంజుకుంటాడని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించారని తెలిపారు. రాష్ట్రంలో 119 ఎమ్మెల్యే సీట్లలో 39 సీట్లు గెలవడం చిన్న విషయం కాదని, ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా వారి పక్షాన ఉండి వారికి న్యాయం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని చెప్పారు. తండ్రి పేరు చెప్పుకొని నేను పదవులు పొందుతున్నానని రేవంత్ అంటున్నారని, బరాబర్ మా తండ్రి పేరు చెప్పుకుంటానని, ఆయన తెలంగాణ కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి అని స్పష్టంచేశారు. రేవంత్‌రెడ్డికి రైతులపై ప్రేమ ఉంటే పార్లమెంట్ కోడ్ అమల్లోకి వచ్చేలోపు రైతులకు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తానన్న దానికి జీవో తేవాలని తెలిపారు. ప్రస్తుతం కరెంటు సరిగ్గా లేక నీరందక ఎండుతున్న వరి పంట పొలాలకు ఎకరానికి రూ.10వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో తాము ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి మార్చి 17 నాటికి వంద రోజులు నిండుతాయని, ఆ తర్వాత మనమంతా జనాల్లోకి వెళ్లి ఇచ్చిన హామీలు ఎందుకు అమలుకాలేదో నిలదీద్దామన్నారు. అనంతరం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ విప్ గంప గోవర్ధన్ మాట్లాడారు. సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముజిబొద్దీన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ పరికి ప్రేమ్‌కుమార్, ఐసీడీఎస్ వైస్‌చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి, తిరుమల్‌రెడ్డి, సుమిత్రానంద్, రమేష్‌గుప్తా, లోయపల్లి నర్సింగరావు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ముందే డిష్యూం డిష్యూం

గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైన సమావేశం అప్పటివరకు ఎదురుచూసిన కార్యకర్తల్లో నిరాశను నింపింది. దీనికి తోడు స్టేజీపై నిలబడిన వ్యక్తులను అక్కడి నుంచి వెళ్ళమనడంతో విసిగిపోయిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు చేయిచేసుకున్నారు. సీనియర్ నాయకులు తిరుమల్‌రెడ్డి మాట్లాడుతుండగా.. గంప పేరును చెప్పలేదని కార్యకర్తలు సమావేశంలో గలాటా సృష్టించారు. దాంతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మైకు తీసుకొని కార్యకర్తలకు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఈ సమావేశానికి కామారెడ్డికి చెందిన రాష్ట్ర నాయకులు నిట్టు వేణు దూరంగా ఉండటం గమనార్హం.

# ఎన్నికల్లో ప్రభావం చూపని నోటా


(మొదటి తరువాయి)

నోటా ఆప్షన్‌ను ప్రవేశపెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అప్పట్లో ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. దీంతో ఈవీఎంలు, బ్యాలెట్ పత్రాలలో ఇందుకోసం ప్రత్యేకంగా ఓ గుర్తును కేటాయించారు. ఈవీఎంలో అభ్యర్థుల పేర్ల చివర నోటా బటన్ ఉంటుంది.

పెరుగుతున్న కళంకితులు

సుప్రీంకోర్టు ఆదేశాలకు ముందు ఏ అభ్యర్థికీ ఓటు వేయడం ఇష్టం లేని ఓటరు ఫామ్ 490ని పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే ఎన్నికల నిర్వహణ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రంలో ఈ పత్రాన్ని నింపడం ఓటరు గోప్యత హక్కుకు భంగకరంగా ఉండేది. కాగా గత ఐదు సంవత్సరాల కాలంలో వివిధ రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో 1.29 కోట్ల మందికి పైగా ఓటర్లు నోటాను ఉపయోగించుకున్నారు. అదే సమయంలో నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల సంఖ్య కూడా బాగా పెరిగింది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) అనే సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం గత దశాబ్ద కాలంలో క్రిమినల్ కేసులున్న ఎంపీల సంఖ్య బాగా పెరిగింది. 2009లో ఎన్నికైన ఎంపీల్లో 30% మంది నేరచరితులే. ఆ సంఖ్య తర్వాత బాగా పెరిగింది.

2009 ఎన్నికల్లో విజయం సాధించిన 543 మంది అభ్యర్థుల చరిత్రను ఏడీఆర్ విశ్లేషించింది. వీరిలో 162 మంది (30 శాతం) తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని ప్రకటించారు. వారిలోనూ 76 మందిపై (14 శాతం) తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2019 ఎన్నికల నాటికి క్రిమినల్, తీవ్రమైన క్రిమినల్ కేసులున్న ఎంపీల సంఖ్య వరుసగా 43 శాతం, 29 శాతానికి పెరిగింది. నేర చరితులను అడ్డుకునే విషయంలో నోటా వల్ల ప్రయోజనమేమీ కలగలేదని, వాస్తవానికి క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న అభ్యర్థుల సంఖ్య పెరిగిందని ఏడీఆర్ అధిపతి రిటైర్డ్ మేజర్ జనరల్ అనిల్ వర్మ తెలిపారు.



# ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు ఫ్రీ కరెంట్

(మొదటి తరువాయి)

కేసీఆర్ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాపు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఆదాయం గణనీయంగా పడిపోయిందనీ, ఛిద్రమైన ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టేందుకు రోజుకు 18 గంటలు కష్ట పడుతున్నామని తెలిపారు. ఒక్కో చిక్కుముడి విప్పుతూ ఉద్యోగ నియామక ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామనీ, 11వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని వివరించారు. ప్రభుత్వం మూడు నెలలే ఉంటుందని కొందరు ప్రకటనలు చేస్తున్నారనీ, తాము అల్లాటప్పాగా అధికారంలోకి రాలేదనీ, తమాషాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రతిపక్షనేత కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై గౌరవం, విశ్వాసం ఉండాలని హితవు పలికారు. గవర్నర్‌తో మాట్లాడి ప్రొఫెసర్ కోదండరామ్‌ను శాసనమండలికి పంపుతామనీ, ఆయన ఎమ్మెల్సీగా ఉంటే మండలికే గౌరవమని అన్నారు. కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారులు వేం



నరేందర్‌రెడ్డి, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీలకు స్కూల్ యూనిఫారాలు

విద్యార్థులకు యూనిఫామ్‌తో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, పర్యవేక్షణను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సూచించారు. దీనివల్ల స్కూల్స్ పైన నిరంతర పర్యవేక్షణ ఉండటంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశానంతరం అక్కడే అయన విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. టీ-శాట్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ పాఠాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటుపై దష్టిసారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ఎన్ఆర్ఐల సహకారం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ యూనివర్శిటీ కోసం ఐఎస్బీ తరహాలో గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలన్నారు. న్యాక్ పై పూర్తిస్థాయిలో దష్టిసారించాలన్నారు. సచివాలయం నుంచి కిందిస్థాయి వరకు ఫేషియల్ రికగేషన్ అటెండెన్స్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) తీసుకు వచ్చే యోచన చేస్తున్నామని తెలిపారు.

# నీట్ 2024 కు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

(మొదటి తరువాయి)




2024 ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును మార్చ్ 16 వరకూ పొడిగిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్ణయం తీసుకున్నది. దీంతో ఇప్పటి వరకు నీట్ 2024కు దరఖాస్తు చేయలేనివారికి మరో అద్భుత అవకాశం లభించినట్టయ్యింది. షెడ్యూల్ ప్రకారం గడువు ఈనెల 9తోనే ముగియాల్సి ఉన్నది. అయితే, దేశవ్యాప్తంగా వచ్చిన అభ్యర్థనల మేరకు మరో వారం దరఖాస్తులకు గడువును పొడిగించారు. ఎన్‌టీఏ ప్రతియేటా నీట్ పరీక్ష నిర్వహిస్తుంది. నీట్ పరీక్షలో వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశం ఉంటుంది. దేశవ్యాప్తంగా మే 5వ తేదీన నీట్ యూజీ 2024 పరీక్ష జరగనున్నది. ఈ పరీక్షపై ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నీట్ పరీక్ష మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తున్నారు. నీట్ పూర్తిగా ఆఫ్‌లైన్ విధానంలో జరిగే పరీక్ష. మే 5 వతేదీ మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకూ పరీక్ష ఉంటుంది. ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తారు. అభ్యర్థుల వయస్సు 17 ఏండ్లు మించి ఉండాలి. గరిష్టంగా ఎంతైనా ఉండవచ్చు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, బయో టెక్నాలజీ సైన్స్‌లో ఇంటర్ లేదా సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.

# అధికారంలోకి వస్తే కులగణన

(మొదటి తరువాయి)

ఆలోచించామా? పేదలు ఎందరు, వారు ఏ స్థితిలో ఉన్నారు? ఇవన్నీ లెక్కించాల్సిన అవసరం లేదా?" అని రాహుల్ ఎక్స్‌లో రాసుకొచ్చారు. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88 శాతం మంది పేదలు దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాల నుంచి వచ్చినట్టు తేలిందని గాంధీ చెప్పారు. "బీహార్ నుంచి వచ్చిన గణాంకాలు దేశ వాస్తవ చిత్రణ చిన్న సంగ్రహావ లోకనం మాత్రమే. దేశంలోని పేద జనాభా ఏ స్థితిలో జీవిస్తున్నారనే దానిపై మనకు ఆలోచన కూడా లేదు" అని ఆయన అన్నారు. అందుకే కుల గణన, ఎకనామిక్ మ్యాపింగ్ అనే రెండు చారిత్రాత్మక చర్యలు తీసుకోబోతున్నామనీ, వాటి ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేస్తామని స్పష్టం చేశారు. ఈ చర్య దేశాన్ని "ఎక్స్-రే" చేస్తుందనీ, ప్రతి ఒక్కరికీ సరైన రిజర్వేషన్లు, హక్కులు, భాగస్వామ్యాన్ని అందిస్తుందని రాహుల్ గాంధీ చెప్పారు. "ఇది పేదల కోసం సరైన విధానాలు, ప్రణాళికలను రూపొందించటంలో సహాయ పడటమే కాకుండా విద్య, సంపాదన, ఔషధాల పోరాటం నుంచి వారిని రక్షించటంలో, అభివృద్ధి ప్రధాన స్రవంతిలో వారిని కనెక్ట్ చేయడంలో కూడా సహాయప డుతుంది. కాబట్టి, మేల్కోండి.. మీ గళాన్ని పెంచండి.. కుల గణన మీ హక్కు. ఇది మిమ్మల్ని కష్టాల చీకటి నుంచి వెలుగు వైపు తీసుకెళ్తుంది" అని ఆయన అన్నారు. ప్రజలకు సంబంధించిన వివిధ అంశాలను ప్రభుత్వం అర్థం చేసుకోవటానికి సమగ్ర సామాజిక-ఆర్థిక కుల గణన దోహదపడుతుందని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జీ జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్ అన్నారు.

# రాష్ట్రానికి ద్రోహం చేసినవారు పొత్తులతో వస్తున్నారు!

(మొదటి తరువాయి)

ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, బాబు అండ్ కో పొత్తులతో వస్తోందని అన్నారు. పొత్తుల కోసం చంద్రబాబు తన దత్తపుత్రునితో కలిసి కేంద్రం ముందు మోకరిల్లారని దుయ్యబట్టారు. తమ ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరిగి గ్రామగ్రామానా అభివృద్ధి పనులు చేపట్టారు. చంద్రబాబు కేంద్రం గడప, ఎల్లో మీడియా అధిపతుల గడపల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. 14 ఏళ్ల పాటు సిఎంగా ఉండి చంద్రబాబు ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. ఇప్పుడు పొత్తులతో వస్తున్న ఈ పార్టీలు 2014లో కూడా చాలా హామీలు ఇచ్చాయని, అందులో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని వివరించారు. ప్యాకేజీ స్టార్ సైకిల్ సీట్లు అడగరని, చంద్రబాబు సైకిల్ ఎక్కమంటే ఎక్కుతారని, దిగమంటే దిగుతారని దుయ్యబట్టారు. చంద్రబాబు మేనిఫెస్టోకు శకుని పాచికలకు తేడా లేదన్నారు. అందుకే పక్క రాష్ట్రాల నుంచి తీసుకుని చంద్రబాబు కిచిడి వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు.

త్వరలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల

ఎన్నికల మేనిఫెస్టో త్వరలో విడుదల చేస్తామని, చేయగలిగిందే చెబుతానని జగన్ వెల్లడించారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, అక్కాచెల్లెమ్మల ముఖం మీద చిరునవ్వులు ఉండాలన్నదే తన కల అని తెలిపారు. కరువు లేకుండా వ్యవసాయాన్ని మార్చుతామని, రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎస్‌సి, ఎస్‌సి, మైనార్టీలు, బిసిలు పేదరికంలో ఉండకూడదని, పేదలు వైద్యం కోసం అప్పులపాలు కాకూడదని అన్నారు. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాలపరంగా వేగంగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ, ప్రతి పేదవాడికీ మంచి చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మీ జగనన్న అధికారంలోకి మళ్లీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోయి పేదలు నష్టపోతారన్నారు. కార్యకర్తలకు తాను ఇచ్చిన పదవులు గతంలో ఏ పార్టీ ఇవ్వలేదని పేర్కొన్నారు. పార్టీలోని ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానన్నారు. రాష్ట్రంలో కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ ప్రతి ఇంటికీ మంచి జరిగినట్లు తెలిపారు. అందుకే వై నాట్ 175 అని చెబుతున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మొత్తం ఎమ్మెల్యే, ఎంపి సీట్లు గెల్చుకుంటామని అన్నారు. ఈ సభలో మంత్రులు కాకాని గోవర్ధనరెడ్డి, అంబటి రాంబాబు, ఎంపీ నందిగం సురేష్, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, అనీల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# పాపం పసివాళ్లు

(మొదటి తరువాయి)



కూడా,అదే విధంగా గొడవలు పడ్డారని స్థానికులు తెలియజేశారు. కేవలం తమకు ఇద్దరు ఆడపిల్లలు అని నెపంతో మగ బిడ్డ కావాలని దురాశతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని అన్నారు. ఇలాంటి విషాదకరమైన, అవమానకరమైన,సంఘటన మా గ్రామంలో జరగటం మాకు చాలా బాధాకరమైన విషయం అని, సమాజంలో ఇలాంటి సంఘటనలు చేసే మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఆవేదన వెళ్లబుచ్చారు. పోలీసుల మీద మాకు పూర్తి నమ్మకం ఉందని ఈ పాపానికి పాల్పడ్డ ద్రోహుల్ని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న గార్ల, బయ్యారం సిఐ భూక్య రవికుమార్, గార్ల మండల ఎస్సై జతిన్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పసి పిల్లల మరణాలు ఎలా సంభవించాయి.ఎవరు చేశారని కోణంలో కేసు నమోదు చేసుకొని, ఇంటి పరిసర ప్రాంతాలను ఇంటి లోపటి భాగాలను పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేశారు. అనంతరం భూక్య రవి కుమార్ మాట్లాడుతూ అంకన్న గూడెంలో విషం కలిపిన పాలు తాగి పసిపిల్లలు మరణించారని ఫోన్ ద్వారా మాకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని మరణాలు ఎలా జరిగాయని దర్యాప్తును చేస్తున్నామని మరణించిన పసిపిల్లలలో 13 నెలల లోహిత మూడు సంవత్సరాల జోషితగా గుర్తించామని తెలియజేశారు. మరణించిన పసిపిల్లలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించామని త్వరలోనే ఈ ఘటనకు పాల్పడ్డ వ్యక్తులను పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు

# సొంతనేతల నుంచే ఈటలకు ఓటమిగండం


(మొదటి తరువాయి)

సంప్రదింపులు జరిపేందుకు యత్నించగా ఆయన వారికి అందుబాటులో లేకుండా పోయారు. చివరకు పార్టీకే రాజీనామా చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి ఆదివారం బహిరంగ లేఖ రాశాడు. కూన కుతకుతలాడుతున్నాడు. ఆయన గనుక పార్టీని వీడితే బీజేపీ ఓటుబ్యాంకుకు భారీ గండి పడే అవకాశాలున్నాయి. దీనినిబట్టే తెలంగాణ ఉద్యమ సమయంలో దక్కీలుమొక్కీలు తిని నేతగా ఎదిగిన ఈటల రాజేందర్‌కు బీజేపీలో చేరిన తర్వాత ఏదీ కలిసిరావడం లేదని అర్థమవుతున్నది. బయటి పార్టీల వాళ్ల కంటే సొంత పార్టీలోని నేతలకే ఆయన ఎక్కువగా టార్గెట్ అవుతున్నారు. బీఆర్ఎస్ తాజా ఎంపీ రంజిత్‌రెడ్డి అదే పార్టీ నుంచి మొదట మల్కాజిగిరి నుంచి పోటీచేయాలని భావించారు. కానీ, అక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ బరిలో దిగటంతో ఆయన వెనక్కి తగ్గారు. పొలిటీరంగంలోని స్నేహబంధంతో ఈటల కోసం రంజిత్‌రెడ్డి సీటును త్యాగం చేశారనే చర్చ రాజకీయాల్లో జోరుగా నడుస్తున్నది. ఇలా బయటి పార్టీ వాళ్లు ఏదోరకంగా సహకరిస్తుంటే బీజేపీలోని కీలక నేతలే ఈటల ఓటమి కోసం పావులు కదుపుతున్నట్టు, ఆ నేతల నుంచే ఈటలకు మరోమారు ఓటమి గండం ఉండనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. సీటు ఆశించి భంగపడిన నేతలంతా ఒక్కటై ఈటలకు వ్యతిరేకంగా గ్రూపుకట్టారు. ఆయన ఓటమి కోసం కొందరు ముఖ్యనేతలు తెరవెనుక పావులు కదుపుతుండగా తెర ముందు కూనం శ్రీశైలంగౌడ్, తూళ్ల వీరేందర్‌గౌడ్ ముఖ్యంగా కనిపిస్తున్నారు.

మురళీధర్‌రావు వెనుకుండి చక్రం తిప్పుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈటల అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రూరల్ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, తదితరులున్నారు. వీరంతా ఈటలకు సహకరించే పరిస్థితి లేదు. ఈటల మాత్రం పార్టీ హార్డ్‌కోర్ శ్రేణులను నమ్ముకుని ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు లక్షలకుపైగా ఉన్న ఉత్తర భారతదేశం ఓటర్లు తనకు అండగా నిలుస్తారనే ధీమాతో ఉన్నారు. ఇది ఎంత వరకు సాధ్యం అవుతుందనే దాన్ని వేచిచూడాల్సిందే.

# విద్య,వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**-కాకతీయ యూనివర్సిటీలో రూ.68 కోట్లతో అభివృద్ధి పనులు...**
**-11 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన...**
**-మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ,దనసరి అనసూయ (సీతక్క)..**





తరంగాలు/హనుమకొండ జిల్లా ప్రతినిధి: హనుమకొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రారంబించారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో కె-హబ్, భారత రత్న పి. వి. నరసింహారావు నాలెడ్జ్ సెంటర్, మెన్స్ హాస్టల్, సమ్మక్క, సారలమ్మ ఉమెన్స్ హాస్టల్స్, అకాడమిక్, అకాడమిక్ బ్లాక్ 3, ఎంబిఏ బిల్డింగ్, మెన్ డైనింగ్ హాల్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ రెండో ఫ్లోర్, కాంపౌండ్ హాల్, తదితర అభివృద్ధి పనులను మంత్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పూర్తయిన భవనాన్ని మంత్రులు పరిశీలించారు.అనంతరం హనుమకొండ సమ్మయ్య నగర్ లో సమగ్ర వరద నీటి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన, బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ (బాలబాలికలు, దివ్యాంగుల ఉద్యానవన ) ఆధునీకరణ పనులకు సంబంధిచిన శిలాఫలకాల్ని వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 11 అభివృద్ధి పనులకు గాను 68 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, శంకుస్థాపనల ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటైనప్పటినుండి కాంపౌండ్ వాల్ లేదని, యూనివర్సిటీ భూములు కబ్జా కాకుండా సర్వే చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ఒకటి రెండు రోజుల్లోనే ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మార్పు కావాలని, ఇందిరమ్మ రాజ్యం రావాలని, ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చి మూడు నెలలు పూర్తయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు విద్య వైద్యం అందిస్తే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని తలంచి విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అభయ హస్తం ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగింటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 11వ తేదీన భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా కొద్ది రోజుల్లోనే అమలు చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లోనే అర్హుల ఇంటి ముందుకి చేరుస్తామని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు నిరుద్యోగ యువతను విస్మరించిందని అన్నారు. ప్రజలందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయో వాటిని భర్తీ చేస్తామన్నారు. దీనిలో భాగంగానే 70 రోజుల్లోనే సుమారు 31 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. గత ప్రభుత్వం యువతను విస్మరిస్తే.. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య రమేష్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ నామా ఫ్లెక్సీలు ధ్వంసం

**-ఫ్లెక్సీలు గుర్తుతెలియని దుండగులపై చర్యలు తీసుకోవాలి**
**-వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు కు ఫిర్యాదు**








తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా :ఖమ్మం జిల్లా వైరా మండలం గండగల పాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా నుండి స్థానాల లక్ష్మీపురం గ్రామం వరకు ఎంపీ నామ పేరుతో స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్టీ ఫ్లెక్సీలను గత రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎంపీ నామాకు చెందిన ఫ్లెక్సీ లన్ని చించి వేశారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ కక్ష పేరుతో ఓర్వలేని కొంతమంది వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు సించి వేశారని అన్నారు. దీంతో స్థానిక పార్టీ నాయకులు ఫ్లెక్సీలు చించివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వైరా పోలీస్ స్టేషన్లో ఎస్సై వంశీ కృష్ణ భాగ్యరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జున రావు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయ్ పూలే వర్ధంతి వేడుకలు

**-ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన...**
**-బిసి, జేఏసి ,ఉద్యోగ,ఉపాధ్యయ, కుల సంఘులు**



తరంగాలు /మిర్యలగూడ ప్రతినిధి: మిర్యాలగూడ పట్టణం లో జ్యోతిరావు పూలే భవనం వద్ద సావిత్రి భాయ్ పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి బిసి, జేఏసి ,ఉద్యోగ,ఉపాధ్యయ, కుల సంఘులనాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘ నాయకులు గుడిపాటి కోటయ్యలు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయుని, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు కుల మతాలకతీతంగా స్త్రీ పురుషులు విద్యావంతులు కావాలని పాఠశాలలు నడిపి, ఎన్నో అవరోధాలను, ఆటంకాలను ఎదుర్కొంటూ ముందడుగు వేసిన సృజన శీలి అని అన్నారు. ప్రపంచమే ఇల్లుగా చేసుకొని అనాధ, అక్రమసంతానాన్ని బిడ్డలుగా ఆదరించిన సామాజిక విప్లవ మాతృమూర్తి... కరువు కాలాన జోలెపట్టి విరాళాలు సేకరించి ఆదుకున్న నిబద్ధత కలిగిన మహిళ అని అన్నారు. ప్లేగు వ్యాధిగ్రస్తులపై వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించిన సమాజ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. తొలి మహిళా సంఘ సంస్కర్త అని, ఉపాధ్యాయురాలుగా సమాజాన్ని మార్చిన ధీరవనిత చైతన్య స్ఫూర్తి అని ఆమే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఏరియా హాస్పిటల్ పక్కన ఉన్న జ్యోతిరావు పూలే భవనం మున్సిపాలిటీ కమిషన్, మున్సిపాలిటీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ భవనం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. బదిలీపై వెళ్లిన మున్సిపాలిటీ కమిషనర్ ను కలవగా ప్రస్తుతానికి భవనంలో నీళ్లవసతి కల్పించుట కొరకు బోర్లు వేసిన నీళ్లు పడలేదని భవనం అందుబాటులోకి తీసుకురావాలంటే కొన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ,సంపులు ఏర్పాటు చేసి నీళ్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ సదుపాయాన్ని వెంటనే ఏర్పాటు చేసి బిల్డింగ్ ని అందుబాటులోకి తీసుకురావాలని బీసీ జెఏసి ఆధ్వర్యంలో కమిషనర్, చైర్మన్ ని కోరారు.అదేవిధంగా కొంతమంది సోదరులు ఈ మధ్యకాలంలో ఈ భవనాన్ని బిసి మండపముగా అని ప్రచారం చేశారు. ఇది మండపం కాదు జ్యోతిరావు పూలే భవనం కుల సంఘాలు, ఉద్యోగులు సమావేశాలు జరుపుకొనుటకు మాత్రమే ఈ భవనము అని గమనించాలి కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాలు, ఉపాద్యాయ సంఘాల నాయకులు జేఏసీ కో కన్వీనర్ జయరాజు, జిల్లా బిసి ఉద్యోగుల అధ్యక్షులు సర్నాల వెంకన్న, డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, బిసి సంఘం నాయకురాలు బంటు కవిత, బీసీ నాయకులు నల్లగంతుల నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, ఆంగోతు కురువా, గిరిజన ఉపాద్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్, టి.జి.యు.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధీరావత్ ధర్మా నాయక్, ఆంబోతు తావుర్య నాయక్, రాజేశ్వరి, మంగా తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**-బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు...**



తరంగాలు / పాలకుర్తి: ప్రముఖ సంఘ సంస్కర్త, భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంఛార్జి పులి గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంఛార్జి, కాంగ్రెస్ ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి మహాత్మా జ్యోతి భాపూలే సతీమణి గా వారి ఆదర్శలాతో సంఘ సంస్కర్త గా అనేక సంస్కరణలు చేపట్టారు అన్నారు. అలాగే భారత దేశ తొలి ఉపాధ్యాయునిరాలు గా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గూడూరు లెనిన్ మేరు, మహమ్మద్ జమాలుద్దిన్, ఇమ్మడి వీరన్న, మాదరాజు యాకయ్య రజక, పుప్పాల రామ్మోహన్ చారి, నరసింహ చారి, మారోజు భాస్కర చారి, రాపాక రాము, సోమనర్సయ్య విశ్వబ్రాహ్మణ, రాజు నేత, టి.శ్రీనివాస్, తాడురు రమేష్, జి. సురేష్ , రవి, మదనచారి, మునిగాల మహేశ్వర్ మేరు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**-అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం...**
**-మంత్రి డాక్టర్ దనసరి సీతక్క...**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని,అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. హన్మకొండ లోని గోపాల్ పూర్ భువనేశ్వర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఆదివాసి ఆత్మీయ సమ్మేళననానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ , ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారాంటిలను అమలు చేస్తున్నామని, ఇప్పటికే 72 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చెయ్యడం జరిగిందని అన్నారు.త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తో పాటు ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చెయ్యడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ,ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్,500 కే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర ప్రభుత్వం 1 తేదీ లోపే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగులను, నిరుద్యోగులను, అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సీతక్క అన్నారు

# పేద మహిళకు వైద్య ఖర్చులు మంజూరు చేయించిన మంత్రి తుమ్మల

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం నగరంలోని స్థానిక 46 వడివిజన్ లో నివాసం ఉంటున్న గవ్వల వీరమ్మ తీవ్ర వెన్నుపూస వ్యాధితో బాధపడుతున్న ఆమె వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బాణాల లక్ష్మణ్ ను సంప్రదించారు. వెంటనే స్పదించి సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లాగా వెంటనే స్పందించిన మంత్రి వారి కుటుంబ పరిస్థితిని అర్దం చేసుకొని సి ఏం ఆర్ ఎఫ్ ద్వారా ఆపరేషన్ ఖర్చు 2,50,000 రూపాయలు ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేయించారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ అపద వచ్చిన స్పందించి ఆదుకొనే విధానం పేదల పట్ల చూపించే పట్టు దల వారి పని తీరుకు నిదర్శనం,ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బాదా పడుతున్న మాకు వైద్యం చేయించుకొలేక చావే శరణ్యం అనుకుంటున్న దశలో దేవుడి రూపం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదుకున్నారు వారికి ఎల్లప్పుడూ మా కుటుంబం రుణ పడి వుంటుంది.ఇలాంటి మంత్రి దొరకడం ఈ జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, డివిజన్ నాయకులు మరాటీ బీరేష్,దయ్యాల నాగేశ్వర రావు,ఏమ్మే రామకృష్ణ, రేగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అండగా కొమ్మూరి

**-రూ .2 లక్షల 50 వేల ఎల్ ఓ సి అందజేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...**

తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి: నర్మెట్ట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల రాజు కు ప్రమాదం జరిగి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్యం ఖర్చులు లక్షల్లో అవుతుండటం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో మాచర్ల రాజు కుటుంబ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దృష్టి కి విషయం తీసుకురావడం తో వెంటనే స్పందించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్లి ఎల్ ఓ సి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి ఆదివారం రాజు కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా అమ్మాపురం గ్రామస్తులు ,మండల నాయకుల సహకారాన్ని కొనియాడుతూ కొమ్మురికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి గాదమోహన్ రెడ్డి, అమ్మాపురం మాజీ సర్పంచ్ కుంటి జగన్మోహన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పర్శరా ములు, పిఎసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పండ్ల బాలనర్సు, గంగం సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, రాజు, అశోక్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో అడుగుపెట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి

**-ప్రజా దీవెన సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**-సభకు లక్షలాదిమంది వచ్చే అవకాశం**
**-భారీగా భారీగేట్లు ఏర్పాటు చేసిన పోలీసులు**






పినపాక/ తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని మణుగూరు మండలంలో సోమవారం జరిగే ప్రజా దీవెన సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో ప్రజలు లక్షలాదిగా వచ్చే అవకాశం కనిపిస్తోంది. పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలో సుమారు 7 ఎకరాల స్థలంలో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ డి.ఎస్.పి. సి.ఐ గత మూడు రోజులుగా సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సుమారు లక్ష మందికి పైగా కూర్చునేలా ఏర్పాటులు పూర్తి చేశారు అదేవిధంగా సభ వద్ద జర్నలిస్టులు మహిళలు పురుషులు వేరువేరుగా కూర్చునేలా భారీ గేట్ల ను ఏర్పాటు చేశారు. సభకు వచ్చే ప్రజల వాహనాల రాకపోకలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు ప్రాంతాల్లో వాహనాలు ఆపేందుకు పార్కింగ్ స్థలాలను పోలీసులు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సభకు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి అలాగే జిల్లా నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రానున్నారు. సభ ఏర్పాట్లలో దయాకర్ రెడ్డి, తుళ్లూరి బ్రహ్మయ్య, పుచ్చకాయల శంకర్, కర్వేద వెంకటేశ్వర్లు, గుడిపూడి కోటేశ్వరరావు, ఆవుల సర్వే, చింతల కృష్ణ, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# అమీత్ షా సభను విజయవంతం చేయాలి

**-పార్టీ శ్రేణులకు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి పిలుపు.!**
**- 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అధ్వర్యంలో భారీగా బీజేపీలో చేరిన యువత, మహిళలు, స్థానిక ప్రజలు.**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి: కేంద్ర హెూం మంత్రి అమీత్ షా ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్న బిజెపి బూత్ సంకల్ప్ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మార్చ్ 12వ తేదీన హైదరాబాద్ ఎల్ బి గ్రౌండ్స్ లో జరిగే ఈ సమావేశానికి జిల్లా నుండి పోలింగ్ బూత్ అధ్యక్షులు ,ఆ పై స్థాయి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఈ సభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిశ నిర్దేశం చేయనున్నారని అన్నారు. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులను కోరారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి డివిజన్, మండలాలలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అధ్వర్యంలో వాడేపల్లిలోని వారి కార్యాలయంలో సన్నాహక సమావేశం డివిజన్ అధ్యక్షులు రోకుల సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. సమావేశానికి ముందు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ జెండాను పార్టీ నాయకులతో కలిసి రావు పద్మ రెడ్డి అవిష్కరించారు.

**బీజేపీలోకి భారీగా చేరికలు.**

60వ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అధ్వర్యంలో వాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు, రావు పద్మా రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరందరికీ రావు పద్మా రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, 52వ డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు పులి సగ్రోతం రెడ్డి, మారేపల్లీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు చల్లా జైపాల్ రెడ్డి, సందీప్, వెంకటేష్, అరణ్య రెడ్డి, డివిజన్ నాయకులు విజయ్, రాజిరెడ్డి, యాదగిరి, అశోక్, ప్రవీణ్, రామరాజు,నరేష్, శ్రీకాంత్,అభినయ్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం రఘునాధపాలెం మండల ఎంపీడీవో కార్యాలయంలో రఘునాధపాలెం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. మండలంలో భూముల సర్వేల కోసం రైతులు దరఖాస్తులు చేసుకుంటే సర్వేలు పూర్తి చేయాలన్నారు. జీరో కరెంటు బిల్లు కోసం ఎవరైనా అర్హులు ఉంటే వారికి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పనుల ప్రతిపాదనలు ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ కి సమర్పించాలని సూచించారు. గతంలో మండలంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

**-వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేగా కాళిక**
**-ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన**




పినపాక/తరంగాలు ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలోని కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో భద్రాచలం మిమ్స్ హాస్పిటల్ డా,,మోహన్ రావు గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక ముఖ్యఅతిథిగా పాల్గొన్ని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఏజెన్సీలలో పేద ప్రజలకు మిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత సేవలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు.వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ మూల ప్రాంతాల ప్రజలకు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డా,,కావ్య,కరకగూడెం వైస్ ఎంపీపీ శైలజ,సమాత్ భట్టుపల్లి మాజీ సర్పంచు పోలెబోయిన శ్రీవాణి,హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు ప్రజల ఆరోగ్యాలు కాపాడేది గ్రామీణ వైద్యులే

**-స్పర్శసామాజిక అధ్యయన వేదిక బాధ్యులు భాస్కర్**
**-ఐకృతే ఆర్ఎంపి ల సమస్యలకు పరిష్కారం**
**-ఘనంగా ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా ఎనిమిదోవ మహాసభ**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఆర్ఎంపీల సమావేశం ఘనంగా జరిగింది.హజరైన తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర ,జిల్లా నాయకులు మాట్లాడుతూ నాడు రవాణా సౌకర్యం లేని రోజుల్లో నేడు అన్ని రకాల సౌకర్యాలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలు ప్రాణాలు కాపాడే విషయంలో ఎక్కువ శాతం గ్రామీణ వైద్యులు ఉంటారని స్పర్శ సామాజిక అధ్యయన వేదిక కీలక బాధ్యులనీ కాకి భాస్కర్ అన్నారు. ఖమ్మం పట్టణంలో ని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా 8వ మహాసభ ఆదివారం జిల్లా అధ్యక్షుడు బోమ్మినేని కొండలరావు జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యులను గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా పరిమితమకు మించి వైద్యం చేయకుండా ప్రాథమిక వైద్యం మాత్రమే చేయలన్నారు.అనంతరం గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పంగా మల్లేశం స్టీరింగ్ కమిటీ సభ్యులు యం రాజమౌళి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం ఎన్ రాజు రాష్ట్ర కోశాధికారి యం నాగేంద్రం ఉపాధ్యాక్షులు కొండారెడ్డి ఉమ్మడి క్రిష్ణా జిల్లా అధ్యక్షులు కె క్రిష్ణమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు బండి కొమరయ్య రాంమూర్తి లు మాట్లాడుతూ ప్రజలు మనవైపు ఉన్నారని ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వైద్యం అందించలన్నారు. ఐక్యత తోనే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరమౌతాయన్నారు.రెండు రాష్ట్రాలలో ఉన్న ఆర్ఎంపి ల సంఘాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాబోయే రోజుల్లో ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చూడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర కమిటీ సభ్యులు కొంగర గోపి కె బిక్షమయ్య నారాయణ రావు ఎస్ కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు ఆవుకు వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి ఎస్వీ రామారావు జిల్లా ఉపాధ్యక్షుడు జెడి మూర్తి ప్రచార కార్యదర్శి జి రామారావు జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా ముజీ టి పి బి చారి మురహరి కాంతారావు అక్కినల్లి నాగేశ్వరరావు పుల్లారెడ్డి మాధవరెడ్డి రహీం కిషోర్ వెంకటరమణ భాస్కర్ శ్రీనివాస్ రావు ఖాసీం జలందర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అన్నం సేవ ఫౌండేషన్ కిఅన్నదానం ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా మహాసభ సందర్భంగా మిగిలిన బోజనం కూరలను అన్నం సేవా ఫౌండేషన్ బాధ్యలుకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ నిర్వహకులు శ్రీనివాస్ రావు ఆర్ఎంపిడబ్ల్యూఏ సంఘానికి క్రుతజ్ఞతలు తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎంపీపీ భర్త ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించవద్దు

-ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వలస పోయే నాయకులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
– జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమి రెడ్డి



తరంగాలు/ నర్సింహులపేట

నర్సింహులపేట మండలం పెద్ద నాగారం స్టేజి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను అధికారం అడ్డుపెట్టుకొని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన టిఆర్ఎస్ పార్టీ నరసింహులపేట మండలం ఎంపీపీ భర్త యాదగిరి రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ప్రయత్నాలను ఉమ్మడి పెద్దనాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో వలస పోయే నాయకుడు టేకుల యాదగిరి రెడ్డి భూ కబ్జాలలో ఉన్న భూములను కాపాడుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీలోకి రావాలనుకునే వారిపై మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పెద్ద నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ సాధించింది. యాదగిరి రెడ్డి వలన ఈ గ్రామంలో ఊదు కాలదు పీరీ లేదని ఈ సర్దార్ వల్ల వ్యాఖ్యానించారు ఈ సమావేశంలో బాణాల ప్రవీణ్, చలమల్ల భాస్కర్,అజ్మీర్ రాజేందర్, చలమల నరేష్, మురళి అశోక్ రెడ్డి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు చేతివృత్తుల నైపుణ్యత మార్కెటింగ్

-సింగరేణి ఏరియా జిఎం దుర్గం రామచందర్





పినపాక/తరంగాలు

మణుగూరు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు చేతివృత్తుల ఉత్పత్తులలో వృత్తిన నైపుణ్యత నాణ్యతకే చక్కటి మార్కెటింగ్ కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సేవాసమితి నిర్వాహకులు తెలిపారు. వృత్తి కోర్సుల ముగింపు సందర్భంగా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ మహిళలు కు చేతి వృత్తుల ఉత్పత్తులలో వృత్తి నైపుణ్యత నాణ్యతకే చక్కటి మార్కెటింగ్ కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామము అని కొనియాడారు. నేర్చుకున్న వారందరికీ శిక్షణతో పాటు వృత్తి నైపుణ్యతకు నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తూ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఆదివారం పీవీ కాలనీ సి ఈ ఆర్ క్లబ్ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు జన శాఖ బ్యాగులు ఉచిత శిక్షణ కేంద్రం ముగింపు బ్యాగులు ఉచిత శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు కార్యక్రమానికి ముందు జిఎం దంపతులు ఏరియా సేవాసమితి అధ్యక్షురాలు దుర్గం సమితి రామచందర్ తో కలిసి శిక్షణ పొందిన మహిళలు యువకులు శిక్షణలో భాగంగా తాము తయారుచేసిన జనపనార బ్యాగులతోపాటు వివిధ రకాల బ్యాగుల తయారీ విధానాన్ని పరిశీలించారు. 40 రోజులలోనే బ్యాగుల తయారీలో చక్కని నైపుణ్యతను ప్రదర్శించారని తక్కువ సమయంలో చక్కని శిక్షణ ఇచ్చిన శిక్షకురాలు పద్మావతిని ఈ సందర్భంగా జిఎం దంపతులు అభినందించారు. అనంతరం ముఖ్య అతిథి జీఎం విశిష్ట అతిధులు జీఎం దంపతులు మరియు శిక్షకురాలు అబ్బుల పూరి పద్మావతి శిక్షణ పొందిన మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సహా పంపి భోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారి ప్రతినిధి సలగల రమేష్ ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ సింగరేణి సేవా సమితి అధికారి సింగ్ శ్రీనివాస్, మహిళా క్లబ్ సభ్యులు పీసం రామకృష్ణయ్య,బి కవిత, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు పి అరుణ, రాజేంద్రప్రసాద్, లక్ష్మి, కిషన్ రావు, సిహెచ్ సరిత, శ్రీనివాస్ ,సేవా కార్యదర్శి షేక్ పకీర, అబ్దుల్ రవుస్ ,జమీల సంధ్య, అన్నం శోభ, చింతల మాధవి లక్ష్మి, కనక లక్ష్మీ, ఉమా, సృజన వనిత ,జుబేదా, కుమారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పోషాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

– రైలు ఢీకొన్న స్థలాన్ని సందర్శించి,పోషాలు కుటుంబాన్ని పరామర్శించిన...
-పశుసంవర్ధక శాఖ అధికారులు, జిఎంపిఎస్ ప్రతినిధి బృందం...





తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:

పోషాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి శాయంపేట రైల్వే గేటు దగ్గర శాతవాహన రైలు ఢీకొని చల్ల పోశాలు ఇతనికి చెందిన గొర్రెలు చనిపోయిన సంఘటన స్థలాన్ని పోశాలు కుటుంబ సభ్యులను పశుసంవర్ధక జాయింట్ డైరెక్టర్ కెవి నారాయణ, ఏడి పి శ్రీనివాస్ ,గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లాకార్యదర్శి లింగయ్య ,జిల్లాఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, కాజీపేట మండల ఉపాధ్యక్షులు పిండి రమేష్, కాజీపేట డాక్టర్ కరుణాకర్ రెడ్డి.వేల్పుల రంజిత్ కుమార్ .పి .మహేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కెవి నారాయణ మాట్లాడుతూ గొర్ల కాపరి తో పాటు గొర్రెలు చనిపోయి భారీ నష్టం జరిగిందని ఆయన విచారం వ్యక్తం చేశారు .గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి లింగయ్య సమాచారం అందించడం తో వెంటనే కాజీపేట డాక్టర్ కర్ణాకర్ రెడ్డి హుటాహుటిన రాత్రి సంఘటన స్థలాన్ని చేరుకుని అక్కడ పరిస్థితిని వివరించారని అన్నారు. ఈ ఘటనలో యజమాని గొర్ల కాపరి చనిపోవడంతో ఆ కుటుంబానికి సుమారు 10 నుండి 15 లక్షలు భారీ నష్టం జరిగింది అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. లింగయ్యా మాట్లాడుతూ గొర్ల కాపరి చల్లా పోషాలు (మల్లికార్జున గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం డైరెక్టర్) తోపాటు అతనికి చెందిన గొర్లు చనిపోయి భారీ నష్టం జరిగిందని వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబ%శీ% ఇప్పుడు కుటుంబ పెద్ద ,గొర్రెలు లేకపోవడంతో రోడ్డున పడ్డారని ఆ కుటుంబాన్నికి ప్రభుత్వం పది లక్షల ఎక్స్గ్రేషియో తో పాటు మృతి చెందిన గొర్లకు నష్టపోయారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మండలం ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం గొర్ల పంపిణీ పథకం పంపిణీలో వచ్చిన 37 గొర్రెలు కూడా చనిపోయాయని తెలిపారు. వెంటనే ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించాలి

-కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి



తరంగాలు /డోర్నకల్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమాన్ని చేపూరి గణేష్ అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు 1831జనవరి 3 న జన్మించి 9 సంవత్సరాల చిన్న తనంలో 13సంవత్సరాల జ్యోతిరావు తో పెళ్లైంది. పెళ్లి అయినప్పుడు ఈమెకు చదువు రాదు. పెళ్ళైన తరువాత చదువుకొని భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా అవతరించింది. ఆరోజుల్లో హిందూమత మూడ విశ్వాసాల ప్రకారం శూద్రులకు మరియు మహిళలకు చాలా చదువుకునే అవకాశం లేదు. 1848లో ఫాతిమా షేక్ అనే సహచరితో కలిసి మొట్టమొదట బాలికలకు పాఠశాల ప్రారంబించారు. చదువు జీవితంలో ఎదగడానికి ఉపయోగపడుతుందని అందరూ చదువుకోవాలని మతమూడులపై ఎంతో పోరాటం చేశారు. తను జీవితాన్ని త్యాగం చేసి ప్రజలు ముఖ్యంగా మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారు. చివరకు పూనే పట్టణంలో ప్లేగు వ్యాధి ప్రభలడంతో ఆ ప్లేగు రోగులకు సేవలు చేస్తూ ప్లేగు బారిన పడి మార్చి 10 1897 లో చనిపోయారు. 193 సంవత్సరాల క్రితం పుట్టిన సావిత్రి భాయి పూలే ఒక సంఘ సంస్కర్త గా అవతరించింది మహిళలు ఇంగ్లీష్ చదువుకోని పురుషులతో సమానంగా బ్రతికె వాక్కు సాదించాలని పెద్ద పోరాటం చేశారు. ఆ చదువుల తల్లిని ఆదర్శంగా తీసుకుని నేటి తల్లులు అందరూ ఇంగ్లీష్ భాష నేర్చుకొని తమ జీవితాలను మరియు తమ పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మీ త్యాగం, మీరు చూపిన బాట మరువలేనిది తల్లి సావిత్రిబాయి పూలే. ప్రతి తల్లి ఇంగ్లీష్ భాష నేర్చుకొని వారి హాక్కులు సాధించుకునే లా మావంతు మేము కృషి చేస్తాము. ఈ కార్యక్రమంలో చేపూరి గణేష్. కృష్ణ. రాములు సురేష్ .గోపి లాల్ రామకృష్ణ. శంకర్ తదితరులు పాల్గొన్నారు

# రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడమే లక్ష్యం..
-దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసిన మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క...



తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి:

ములుగు మండలం లోని కొడిషల కుంట, గర్తురు తండా,రామ చంద్రపూర్, ముద్దునూరు తండా,శ్రీ నగర్ దేవా నగర్, మల్లం పెల్లి గ్రామాలకు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగు నీటిని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 యేండ్ల పాలనలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్ల రూపాయలు దోచుకొని మన ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వకుండా ఈ ప్రాంత రైతాంగానికి అన్యాయం చేస్తే మన ప్రభుత్వం ఏర్పాటు అయి 3 నెలల వ్యవధిలోనే రైతులు పడుతున్న బాధలను చూసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించడం జరిగిందని, ఇన్ని యేండ్ల నుండి రైతులు పడుతున్న గొసలు ఇక ఉండవు రైతును రాజు చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ దేయం అని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ అధికారుల తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడి కుటుంబ సభ్యులను పరామర్శ

-డిసిసిబి మాజీ చైర్మన్ జంగారాఘవరెడ్డి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి:

భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ లో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కట్ల (కేదారి) శ్రీనివాస్ రావు తల్లి కేదారి లలితభాయ్ మరణించగా ఆదివారం డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళువర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, స్టేట్ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ సందు పట్ల ధనరాజ్,కాంటెస్ట్ కార్పోరేటర్ చిన్న రాజు, సందెల విజయ్ కుమార్,హనుమకొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్,తౌట్రెడ్డి జగదీశ్వర్ రెడ్డి,లింగం నరోత్తం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై భాస్కర్, సదానందం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

– క్రీడాకారులను పరిచయం చేసుకున్న ం
ఎస్సై గంధ్రాతి సతీష్

తరంగాలు/ నరసింహులపేట క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని నర్సింహులపేట ఎస్ఐ గంద్రాతి సతీష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రాజీవ్ యువజన సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా నల్లగొండ,ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడాపోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.క్రీడలతో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్ ను నిలిపివేయాలి

-మద్యం డిపో ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తున్న.. మద్యం షాపుల నిర్వాహకులు
-మద్యం కొనుగోళ్ళను నిలిపివేసిన బార్ షాప్ ల నిర్వాకులు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా వైరా ఐఎంఎల్ డిపోలో మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్ను నిలుపుదల చేయాలని మద్యం షాపుల నిర్వాహకులు మద్యం డిపో ఎదురుగా నిరసన చేపట్టారు. వ్యాట్ టాక్స్ నిరసిస్తూ బార్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోలను నిలిపివేశారు. డిపోలో మద్యం అమ్మకాలు లేకపోవడంతో డిపో వెలవెలబోయింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గుర్రాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వ్యాపారులు మద్యం అమ్మకాలపై జీఎస్టీ ఇతర టాక్స్ లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని దీనికి అదనంగా వాట్ టాక్స్ పేరుతో మరో ఏడు శాతం పెంచటం వలన మద్యం వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేయాలని వాట్ టాక్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కరించే అంతవరకు కొనుగోలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐఎంఎల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, గొర్రెపాటి నరేష్, సుబ్బారావు, వైన్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# న్యూ శాయంపేట్ లో కారు ఖాళీ

-కార్పొరేట్ తో పాటు డివిజన్ నాయకులు హస్తం గూటికి
-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని

తరంగాలు/హన్మకొండ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 31 డివిజన్ న్యూ శాయంపేటలో ఒక్కసారిగా కారు ఖాళీ అయిపోయింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డివిజన్ ఎలాంటి అభివృద్ధి పనులు చేయకనే డివిజన్లోని కార్పొరేటర్ తో సహా డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు కారు వీడి హస్తం గూటికి చేరారు. ఆదివారం పలు అభివృద్ధి పనుల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మొదటిసారిగా 31వ డివిజన్ న్యూ శాయంపేట వెళ్ళారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణాసంచా కాలుస్తూ శాలువాలు కప్పి గజమాలవేసి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు డివిజన్ అధ్యక్షులు సురేందర్ మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి సుమారు 300 మందికి నాయిని రాజేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్లు డ్రైనేజీల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. న్యూ శాయంపేట అంతా కాంగ్రెస్ మయంగా మారిపోయినది వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి రావడం చాలా ఆనందకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు రమేష్,ప్రధాన కార్యదర్శి వెల్దండి రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ పిండి రమేష్, ఉపాధ్యక్షులు గంద్రతి యాదగిరి,ముఖ్య సలహాదారులు తాళ్లపల్లి రాజు,సీనియర్ నాయకులు కనుకుంట్ల కృష్ణ,ముప్ప వేణు,గాడిపల్లి మహేష్,వేల్పుల మల్లన్న,బండారి మురళి,వేల్పుల రమేష్, నాయకులు యూత్ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి రద్దు


తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :

11వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు జిల్లా పర్యటనలో భాగంగా అధికారులందరూ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి కలెక్టరేట్ కి రావద్దని తెలిపారు



## సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే ను కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :



చంద్రుగొండ ముస్లిం మైనారిటీ నాయకులు సమస్యలు పరిష్కారం కొరకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ని కలిశారు. ఈ కార్యక్రమంలో లో ప్రభుత్వ చంద్రుగొండ మండల ప్రభుత్వ ఖాజీ మొహమ్మద్ షబ్బీర్ హుస్సేన ఎం ఎల్ ఏ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది చంద్రుగొండ మండలంలోని ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యముగా చంద్రుగొండ లో షాదిఖన భవనము మరియు ఖబరాస్తాన్ ల పహారి నిర్మాణం గురించి ప్రభుత్వ ఖాజీ షబ్బీర్ హుస్సేన్ ఎం ఎల్ ఏ కి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిమ్ మండల మైనారిటీ అధ్యక్షుడు నాగుల మీరా కాంగ్రెస్ మైనారిటీ మండల అధ్యక్షుడు అన్వర్ హుస్సేన్ సేవదల్ జిల్లా సెక్రటరీ ఫజల్ బక్ష్, కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షులు యాఖుబ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా సెక్రటరీ సఫ్దర్ హుస్సేన్ మైనారిటీ నాయకులు అల్తాఫ్ అష్రఫ్ కమలషా అబ్దుల్ రెహ్మాన్ మూర్తుజ సయీద్ హుస్సేన్ గులాం హుస్సేన్ అజీజ్ హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



తరంగాలు -శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామంలోని రవీంద్ర భారతి విద్యానికేతన్ పాఠశాలలో 2004 - 05 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమర వేసుకున్నారు. ఒకరికొకరు పలకరించుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు కుమారస్వామి, మల్లయ్య, లక్ష్మీప్రసాద్, సత్యం, శ్రీనివాస్, నిరంజన్, బిక్షపతి, నవీన్ లను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చైతన్య, రమ్య, సుజాత, శ్రీలత, కృష్ణవేణి, రమ్యశ్రీ, అరుణ, సరిత, ప్రియాంక, శ్రీకాంత్, రాజేష్, ధర్మారెడ్డి, మహేష్, రాజేందర్, మధుకర్ పాల్గొన్నారు.

# పంత్‌కు గ్రీన్ సిగ్నల్ తిరిగొస్తున్నాడు



టీమిండియా వికెట్ కీపర్, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్ అయింది. పంత్ తన పూర్తి ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఐపీఎల్‌లో పంత్ ఆడేందుకు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్చి 23న పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో పంత్ పునరాగమనం చేయనున్నాడు. 2022 డిసెంబర్ నుంచి క్రికెట్‌కు పంత్ దూరమైన సంగతి తెలిసిందే. రోడ్డు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. కొన్ని నెలలు నడవడానికే కష్టపడిన పంత్ నెమ్మదిగా అడుగులు వేశాడు. క్రమంగా పరుగులు పెట్టాడు. కఠోరంగా శ్రమించి మునపటిలా పూర్తి ఫిట్‌నెస్ అందుకున్నాడు. అయితే కెప్టెన్సీ, వికెట్ కీపింగ్ బాధ్యతలు పంత్‌కు అప్పగించడంపై తుది నిర్ణయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం తీసుకోనుంది. ఇప్పుడే కోలుకున్న పంత్‌పై పనిభారం మోపకూడదని భావిస్తే గ్లవ్స్ బాధ్యతలను అతనికి అప్పగించరు. కానీ కెప్టెన్‌గా పంత్‌ను కొనసాగించే అవకాశం ఉంది. ఢిల్లీ సారథి బాధ్యతలు పంత్‌యే నిర్వహిస్తాడని గతంలో ఢిల్లీ మెంటార్ సౌరవ్ గంగూలీ పేర్కొన్న విషయం తెలిసిందే. గత సీజన్‌లో పంత్ గైర్హాజరీలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను డేవిడ్ వార్నర్ నడిపించాడు. ఐపీఎల్ 2023లో ఢిల్లీ పేలవ ప్రదర్శన చేసింది. పాయింట్ల పట్టికలో అట్టడుగన నుంచి రెండో స్థానంలో నిలిచింది. 14 మ్యాచ్‌ల్లో ఢిల్లీ అయిదు మ్యాచ్‌లు మాత్రమే సాధించింది. మరి పంత్ రీఎంట్రీతో ఢిల్లీ పరిస్థితి మారుతుందేమో చూడాలి. కప్ ముద్దాడాలనే కల 2024 సీజన్‌లో అయినా నెరవేరుతుందేమో చూడాలి

**ఢిల్లీ క్యాపిటల్స్**

రిషభ్ పంత్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, పృథ్వీ షా, యశ్ ధుల్, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబే, విక్కీ ఓస్వాల్, అన్రిచ్ నోర్జే, కుల్‌దీప్ యాదవ్, లుంగీ ఎంగిడి, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ , ముకేశ్ కుమార్, హ్యారీ బ్రూక్, ట్రిస్టన్ స్టబ్స్, రికీ భుయ్, కుమార్ కుషాగ్రా, రసిఖ్ దార్, రిచర్డ్‌సన్, సుమిత్ కుమార్, స్వస్తిక్ చికారా, షై హెూ

# స్పోర్ట్స్

## అదే బలహీనత, అదే ఆట విరక్తికే విసుగు పుట్టిస్తున్నావ్ కదా



టీమ్ ఇండియాకు దూరమైన తర్వాత, రెడ్ బాల్ క్రికెట్‌లో శ్రేయాస్ అయ్యర్ పేలవమైన ఫామ్ కొనసాగుతోంది. ఆదివారం రంజీ ట్రోఫీ ఫైనల్‌లో విదర్భపై శ్రేయాస్ అయ్యర్ ఇన్నింగ్స్ కేవలం 15 బంతుల్లోనే ముగిసింది. కేవలం 7 పరుగులు మాత్రమే చేశాడు. శ్రేయాస్ మరోసారి షార్ట్ బాల్ ఉచ్చులో పడి మొదటి రోజు తొలి సెషన్‌లో ఉమేష్ యాదవ్ చేతిలో బలి అయ్యాడు. శ్రేయాస్ అయ్యర్ తరచుగా షార్ట్ బాల్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ వ్యూహం సహాయంతో ఉమేష్ ఈ బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేశాడు. మ్యాచ్ 28వ ఓవర్‌లో అయ్యర్‌పై వేసిన తొలి బంతి నుంచే ఉమేష్ వ్యూహం చాలా వరకు స్పష్టమైంది. అతను ఔటయ్యే ముందు నాలుగు బంతులు తక్కువ లెంగ్త్‌తో ఉన్నాయి. ఈ వైవిధ్యం కారణంగా గత వారం తమిళనాడుతో జరిగిన రంజీ ట్రోఫీ సెమీ-ఫైనల్‌లో కూడా అతను తక్కువ పరుగులకే ఔటయ్యాడు.


రంజీ ట్రోఫీ ఫైనల్‌లో అయ్యర్ విఫలం..

ఉమేష్ యాదవ్ వేసిన ఓవర్‌లో లైన్ ఆఫ్ స్టంప్‌లో ఉన్న మొదటి రెండు బంతులను అయ్యర్ మిస్ చేయడంతో పాటు స్టంప్‌పై ఉన్న తర్వాతి రెండు బంతులను డిఫెండ్ చేశాడు. కానీ, ఐదో బంతిని ఆడిన తీరు చూస్తుంటే షార్ట్ బాల్ అతని బలహీనత ఎంత పెద్దదో అర్థమైంది. ఈ సమయంలో ఉమేష్ ఆఫ్ స్టంప్ వెలుపల బంతిని తీసుకున్నాడు. శ్రేయాస్ అడుగులు అలాగే ఉన్నాయి. బంతి అతని బ్యాట్ అంచుని తీసుకొని స్లిప్‌లో నిలబడి ఉన్న కరుణ్ నాయర్ వైపు వెళ్లి శ్రేయాస్ క్యాచ్ అవుట్ అయ్యాడు.

# యూసుఫ్ పఠాన్ పొలిటికల్ ఇన్నింగ్స్ కాంగ్రెస్ కంచుకోటలో పోటీ

టీమిండియా మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్ పొలిటికల్ ఇన్నింగ్స్ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ నుంచి అధికార తృణమూల్ కాంగ్రెస్ తరపున పోటీకి రెడీ అయ్యాడు. బహరంపూర్ నుంచి తృణమూల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాలకు అభ్యర్థులను తృణమూల్ కాంగ్రెస్ ఆదివారం ప్రకటించింది. ఏ పార్టీతోనూ పొత్తులేదని, ఒంటరిగా పోటీ చేస్తున్నామని అధికారంగా వెల్లడించింది. కాంగ్రెస్ కంచుకోట అయిన బహరంపూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఆ పార్టీ సీనియర్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బెంగాల్‌కు కాంగ్రెస్ ఇంకా తన అభ్యర్థులను ప్రకటించనప్పటికీ, చౌదరి లోక్‌సభకు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన స్థానం నుంచి మళ్లీ పోటీ చేయాలని కోరుతున్నారు. 41 ఏళ్ల యూసఫ్ పఠాన్ టీమిండియా తరపున 51 వన్డేలు ఆడాడు. 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలతో 810 పరుగులు సాధించాడు. 33 వికెట్లు పడగొట్టాడు. 22 టీ20 మ్యాచ్‌ల్లో 237 పరుగులు చేశాడు. టెస్టుల్లో అతడికి చోటు దక్కలేదు. 1999-2000లో విజయ్ మర్చంట్ ట్రోఫీలో బరోడా అండర్-16 జట్టుకు తొలిసారిగా ఎంపికైన యూసుఫ్ పఠాన్.. తర్వాత బరోడా -19, వెస్ట్ జోన్ -19 తరపున ఆడాడు. పొట్టి ఫార్మాట్‌లకు సరిపోయే హార్డ్-హిటింగ్ బ్యాటర్, ఆఫ్‌స్పిన్నర్ గా ఎదిగాడు. 2001-02లో సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్ తో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. యూసఫ్ తమ్ముడు ఇర్ఫాన్ పఠాన్ ముందుగా జాతీయ జట్టులో చోటు సంపాదించాడు.







## ఒకప్పుడు నటించి.. ఇప్పుడు బాలయ్య సినిమాను రిజెక్ట్ చేసిన హీరోయిన్

నందమూరి నటసింహం బాలయ్య.. ఆరు పదుల వయసులోనూ దుమ్మురేపుతున్నారు. కెరీర్ పరంగా ఆయనకు ఇది బెస్ట్ ఫేజ్ అని చెప్పాలి. ఓ వైపు హీరోగా సాగిపోతూనే మరోవైపు బుల్లితెర హోస్ట్‌గా అదరగొడుతూ అన్‌స్టాఫబుల్ అంటున్నారు. కుర్ర హీరోలకు మించిన యాక్షన్ సీక్వెన్సులు చేస్తూ వారెవ్వా అనిపిస్తున్నారు. అఖండ, వీరసింహా రెడ్డి, భగవంత్ కేసరి వంటి చిత్రాలతో బ్యాక్ బ్యాక్ హిట్స్ అందుకున్న బాలయ్య ప్రజంట్.. గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. అయితే ఫుల్? ఫామ్?లో ఉన్న బాలయ్య బాబు చిత్రంలో నటించేందుకు ఓ సీనియర్ హీరోయిన్ నో చెప్పిందన్న టాక్ నెట్టింట వైరల్ అవుతుంది. దీంతో నటసింహాకే కుదరదని చెప్పిన ఆ బ్యూటీ ఎవరా అని తెగ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్లుఒకప్పుడు టాలీవుడ్?లో హోమ్లీ బ్యూటీగా పేరు తెచ్చుకుంది మీరా జాస్మిన్. అమాయకత్వంతో కూడిన నటనతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. రవితేజ, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ వంటి స్టార్ హీరోల పక్కన ఆడిపాడింది. అమ్మడి ఖాతాలో మాంచి హిట్స్ ఉన్నాయి. ఇతర భాషల్లోనూ స్టార్ హీరోయిన్ అనిపించుకుంది. కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు మ్యారేజ్ చేసుకుని ఇండస్ట్రీకి దూరమైంది. ఇప్పుడు రీ ఎంట్రీ కోసం అందాలు ఆరబోస్తూ ఫోటోలు రిలీజ్ చేస్తుంది. అయితే ఎందుకో, ఏమో తెలీదు కానీ తెలుగులో ఇద్దరు సీనియర్ హీరోలతో నటించేందకు ఆమె నో చెప్పిందట. వెంకీ నారప్పలో నటించే అవకాశం వచ్చినా రిజెక్ట్ చేసిందట. అలానే.. బాలయ్య వీర సింహా రెడ్డిలో చాన్స్ వచ్చినా నో చెప్పిందట. ఒకప్పుడు యాక్ట్ చేసిన బాలయ్యతో ఇప్పుడు ఎందుకు నో చెప్పిందని చర్చించుకుంటున్నారు నెటిజన్స్. ఇకపోతే ఇటీవలే మీరా జాస్మిన్? విమానం అనే మూవీలో కీ రోల్ పోషించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో పాటే మాధవన్, సిద్ధార్థ్, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న టెస్ట్ మూవీలోనూ నటిస్తోం



## త్రిషకు చిరు అదిరిపాయే గిఫ్ట్.


టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, నటి త్రిష కృష్ణన్ 18 ఏళ్ల తర్వాత వశిష్ట మల్లిడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో కలిసి నటించిన సంగతి తెలిసిందే. త్రిష కృష్ణన్ హైదరాబాద్ లో ఈ గ్రాండ్ ప్రాజెక్ట్ షూటింగ్ ను పునఃప్రారంభించి, ఒక ఆనందకరమైన క్షణాన్ని ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంది. ఆమె తన సహనటుడు మెగాస్టార్ చిరంజీవి నుండి ఒక ప్రత్యేక బహుమతి గురించి పోస్ట్ చేసింది. ఉష్ణోగ్రతను నియంత్రించే స్మార్ట్ మగ్ అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ 'చాలా ఫ్యాన్సీగా ఉంది. నాకు చాలా ఇష్టం చిరు సార్. థాంక్యూ" అని త్రిష చెప్పింది.

ఈ చిత్రంలో చిరు, త్రిషలతో పాటు సురభి, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం 2025 జనవరి 10న గ్రాండ్గా రిలీజ్ కానుంది. విశ్వంభర'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ శివార్లలో జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో హీరోయిన్ గా త్రిష కృష్ణన్ ద్విపాత్రాభినయం చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఎలాంటి అఫీషియల్ కన్ఫర్మేషన్ రాలేదు. చిరంజీవితో పాటు ఇతర నటీనటులతో కలిసి త్రిష సెట్స్ లో జాయిన్ అయినట్లు సమాచారం.



## రాజమౌళి ప్రాజెక్ట్ లుక్ ఇదేనా

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే రాజమౌళి సినిమా అంటేనే ఏళ్లకు ఏళ్లు పడుతుంది. అందుకే మహేశ్ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చాలా తెలివిగా ముందుకెళ్తున్నాడు. జక్కన్న సినిమాకు ముందే హాలీవుడ్ యాక్షన్ ఎలా ఉంటుందో చూపెట్టేశాడు. అయితే రాజమౌళి తదుపరి చిత్రం కోసం తన అభిమానులను ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ అంచనాలు పెరిగిపోతుంటే మహేష్ తన సమయాన్ని యాడ్స్, అదిరిపోయే ఫోటోషూట్లలో పాల్గొంటూ తన ఫాలోవర్స్ కి ఇన్ స్టాగ్రామ్ లో తన లేటెస్ట్ యాక్టివిటీస్ తో ట్రీట్ చేస్తున్నాడు. ఫుల్ స్క్రీన్ 'మౌంటెన్ డ్యూ' కూల్ డ్రింక్ కు బ్రాండ్ అంబాసిడర్ గా తన పాత్రలో భాగంగా హాలీవుడ్ స్థాయి యాక్షన్ ను పెంచే కొత్త యాడ్ వీడియోలో మహేష్ నటించాడు. ఈ యాడ్ లో థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలతో దుమ్మురేపడమే కాకుండా కాకుండా మహేష్ ఆకట్టుకునే లుక్ ను హైలైట్ చేసి ఫ్యాన్స్ ను ఓరేంజ్ లో ఎంటర్ టైన్ చేశాడు.కె.ఎల్.నారాయణ, ఎస్.గోపాల్ రెడ్డి నిర్మిస్తున్న ఎస్.ఎస్.ఎం.బి.29 చుట్టూ ఎప్పట్నుంచే బజ్ ఉంది. అమెజాన్ అడవి నేపథ్యంలో ఇండియానా జోన్స్ సాహస శైలికి పోలికలతో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ చిత్రాన్ని హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లాలని రాజమౌళి లక్ష్యంగా పెట్టుకున్నారు. మేలో గ్రాండ్ లాంచ్ చేయాలని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రఖ్యాత దర్శకుడు జేమ్స్ కామెరూన్ ముఖ్య అతిథిగా వచ్చే అవకాశం ఉందని పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ విషయం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే జక్కనతో చేయబోయే మూవీ కూడా బాహుబలి మాదిరిగా రెండు పార్టులుగా తెరకెక్కే అవకాశం ఉండటంతో మహేశ్ అభిమానులు ఫుల్ ఫిదా అవుతున్నారు.




## అనంత్ అంబానీ దంపతులకు సల్మాన్ ఖాన్ గిఫ్ట్ ఎన్ని కోట్లో తెలుసా!

అనంత్ అంబానీ, రాధిక మార్చంట్ ప్రీ వెడ్డింగ్ కార్యక్రమాలు దేశంలోనే హాట్ టాపిక్ గా నిలిచాయి. ఆ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి ప్రముఖులు, సెలబ్రిటీలు రావడం కూడా చర్చనీయాంశమైంది. ఒక రకంగా ఈ వెడ్డింగ్ కార్యక్రమాలు సంచలనంగా మారాయని చెప్పక తప్పదు. దాదాపు 1000 కోట్లు ఖర్చు చేసిన ఈ పెళ్లికి గుజరాత్ లోని జామ్ నగర్ లో మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకకు ప్రపంచంలోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఇప్పుడు వినిపిస్తున్న వార్త ఏంటంటే సల్మాన్ ఖాన్ తప్ప మరెవరూ అనంత్ అంబానీకి కోటి రూపాయల విలువ చేసే కస్టమైజ్డ్ వాచ్ ను గిఫ్ట్ గా ఇవ్వలేదట. వధువు రాధికా మర్చంట్ కు ఖరీదైన వజ్రాన్ని కూడా బహుమతిగా ఇచ్చాడు ఈ కండలవీరుడు.ఆనంత్ అంబానీ లగ్జరీ గడియారాలకు వీరాభిమాని అని, ఈ పెళ్లి సమయంలో 14 కోట్ల గడియారాన్ని ధరించి కనిపించారని చాలా మందికి తెలియదు. ఇదే వాచ్ ఫేస్ బుక్ సీఈఓ మార్క్ కుబేర్ బర్గ్ దృష్టిని కూడా ఆకర్షించింది. అయితే అనంత్ అంబానీ, సల్మాన్ మధ్య చాలా కాలంగా మంచి అనుబంధం ఉంది. ఈ విషయం చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు.సల్మాన్ ఖాన్ భారతదేశంలో అతిపెద్ద సూపర్ స్టార్లలో ఒకరు. అత్యధిక పారితోషికం తీసుకునే వారిలో ఒకరు. కానీ అతని సోదరులు అర్బాజ్ ఖాన్ మరియు సోహైల్ ఖాన్ తమ నిర్మాణాల కోసం అతన్ని నియమించినప్పుడు అతని మార్కెట్ ధర కంటే కొంచెం ఎక్కువ చెల్లించినట్లు వెల్లడించారు. సల్మాన్ తో సెట్ లో ఉన్నప్పుడు తాము చాలా ప్రొఫెషనలిజం పాటిస్తామని అర్బాజ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. ఇటీవల టైగర్ 3 తో ఆకట్టుకున్న సల్మాన్ మరికొన్ని కీలక ప్రాజెక్టుల్లో నటిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**